


నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

శనివారం
25-1-2025
పేజీలు 12

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం


## అంగరంగ వైభవంగా స్వామి
# నిత్య కల్యాణం




**విశాఖపట్నం, జనవరి 24, మేజర్‌న్యూస్**

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనర సింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమ శాస్త్రం విధానంలో విశ్వక్సే నారాధన పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ నూతన యజ్ఞో పవీతధారణ జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదా శీర్వచనాలు శేషవస్త్రాలు, స్వామి వారి ప్రసాదాలను అందజేశారు అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# గనుల శాఖలో ఇంటి దొంగలు..!

## మైనింగ్ మాఫియాతో కుమ్మక్కు?
## -ట్రెంచులు కొట్టినా అక్రమ రవాణా
## -ఆగలేదంటూ కలరింగ్ ! -వీజే పాలెం
## అక్రమ మైనింగ్ పై కదలిక ఏదీ?
## -గనుల శాఖపై చర్యలు ఏవీ ? -దృష్టి
## సారించని జిల్లా కలెక్టర్



**అనకాపల్లి, జనవరి 24, మేజర్‌న్యూస్**

మండల కేంద్రంలోని వేట జంగాలపాలెం గ్రామంలో మైనింగ్ మాఫియా మైన్స్ అధికారులకు కొలమానంగా మారింది. అక్రమంగా గనులలో ఖనిజాలను తరలిస్తూ మమ్మల్ని ఎవరూ.. ఏమి చేయలేరు... అని ధీమా వ్యక్తం చేయడం వెనుక అభయ హస్తం ఎవరిది ? ఒక వైపు నేటి దినపత్రిక ' సూర్య ' లో అక్రమ మైనింగ్ పై వరుస కథనాలు రావడంతో రెవెన్యూ అధికారులు సదరు క్వారీ రోడ్లను ట్రెంచులు కొట్టిస్తుంటే, రాత్రుళ్లు అవే ట్రెంచులను పూడ్చి యధేచ్ఛగా గనులు తరలించుకుపోవడం వెనుక మైన్స్ అధికారుల హస్తం ఉన్నట్లు తెలుస్తోంది. అక్రమ మైనింగ్ పై రెవెన్యూ, పోలీస్ శాఖలు దృష్టి సారిస్తున్నారు తప్ప మైనింగ్ శాఖలో కనీసం కదలిక కనిపించకపోవడం విశేషం. అంతేనా తాతకు దగ్గులు నేర్పిన చందంగా క్వారీలలో రాళ్లను అక్రమంగా తరలిస్తున్న మైనింగ్ మాఫియాకు రహదారులకు అడ్డంగా ట్రెంచులు ఏర్పాటు చేస్తే ఒక లెక్కా ! అని అంటూ ఒక దారి కాకపోతే మరోదారిని వీరే సూచిస్తున్నట్లు తెలిసింది. సాయంత్రం వేళల్లో బ్లాస్టింగ్ లు జరుగుతుండడం అక్రమార్కుల విజయంగా చెప్పవచ్చు. ఏళ్ల కాలం నుంచి మధ్యాహ్నం పూట నిర్వహిస్తున్న క్వారీ బ్లాస్టుల సమయాలను వేట జంగాల పాలెం క్వారీల్లో మార్పు చేసినట్లు తెలిసింది. సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య బ్లాస్టులను నిర్వహించి రాత్రుళ్లు బడా సైజుల్లో ఉండే రాయి(బౌల్డర్స్)ను తరలిస్తున్నారు. మరి రాత్రుళ్లు గస్తీ ఏమైంది ? ప్రభుత్వ ఆస్థిని తరలించుకుపోతుంటే మైనింగ్ అధికారులు తీసుకున్న చర్యలు ఏవీ ? దీనిని బట్టి అక్రమ మైనింగ్ వెనుక గనుల శాఖ హస్తం ఉందనే ఆరోపణలు నిజమని పోషిస్తుంది. ప్రభుత్వ ఆస్థుల రక్షణ కోసం రక్షణ శాఖ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని సదరు శాఖ అధికారులకు తెలియక ? లేక ఎందుకులే అనుకున్నారా? జిల్లా ఉన్నతాధికారులు పరిశీలన చేసి అక్రమ మైనింగ్ పై చర్యలకు పూనుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# సీఎం దృష్టికి ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సమస్యలు

## డైరీ ఆవిష్కరణలో హోంమంత్రి వంగలపూడి అనిత హామీ

**విశాఖపట్నం, జనవరి 24, మేజర్‌న్యూస్**

ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఎస్సీఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం ఆద్వర్యంలో జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో 2025-డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డైరీని, కేలండర్‌ను ఆవిష్కరించిన అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఐక్యతగా ఉద్యోగులు పనిచేస్తే, సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. అంబేద్కర్ భావజాలం ఇంకా ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలని, ఎప్పుడు మనల్ని మనం తగ్గించుకోకూడదని...అందరిలాగే చదువుకున్నాం... అందరి లాగే ఉద్యోగాలు చేస్తున్నామని...అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలు అందరి కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని, నీతి,నిజాయితీగా అధికారులు పని చేయాలని, తానూ ఒక టీచర్ గా 2013 లో చంద్రబాబు దగ్గరికి వెళ్ళానని ఆయన నన్ను ఏం చదువు కున్నావని మాత్రమే అడిగారని అప్పటి నుంచీ ఆయన నాకు అన్ని విధాలుగా చేయూత ఇస్తున్నారని కొనియాడారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు. ఆ చదువే



నాకు రాజకీయాల్లో పెట్టుబడి అయింది...ఆ కారణంగానే ఇప్పుడు మీ అందరి ముందూ హోం మంత్రిగా నిలబెట్టిందని వివరించారు. గెజిటెడ్ ఉద్యోగులందరి సమస్యలు పరిష్కరించడంతో పాటు రోస్టర్ విధానం అమలు చేయాలని లైజనింగ్ ఆఫీసర్‌నీ నియమించాలి అడుగుతానని హామీనిచ్చారు. సభాధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సునీల్ కుమార్ మాట్లాడుతూ మా ఉనికి కాపాడుకోవడానికి మిగతా 2లో

# ఉత్తమ ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ అంబేద్కర్

## ఎస్పి వకుల్ జిందాల్, ఎపిఎస్పి కమాండెంట్
## మాలికా గార్గ్‌కు కూడా అవార్డులు
## -నేడు అమరావతిలో పురస్కార ప్రదానం



**విజయనగరం బ్యూరో, జనవరి 24, మేజర్‌న్యూస్**

ఉత్తమ ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎంపికయ్యారు. బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ క్రింద ఈ పురస్కారం వరించింది. జిల్లా కలెక్టర్‌తో పాటుగా ఇదే కేటగిరీలో జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్, ఎపిఎస్‌పి 5వ బెటాలియన్ కమాండెంట్ మాలికా గార్గ్ కూడా ఈ పురస్కారాలను అందుకోనున్నారు. వీరితోబాటుగా జిల్లాకు సంబంధించి ఉత్తమ ఏఆర్‌ఓగా రాజాం తాహసీల్దార్ ఎస్.కృష్ణంరాజు, ఉత్తమ బూత్‌లెవెల్ అధికారులుగా నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన ఎం.హైమావతి, ఎం.శ్రీనివాసరావు కూడా ఈ పురస్కారాలకు ఎంపికయ్యారు. వీరికి శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో పురస్కారాల ప్రదానం జరుగుతుంది.





# పరిశ్రమల స్థాపనకు సంపూర్ణ సహకారం

## డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, జనవరి 24, మేజర్‌న్యూస్**

జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ.. ఔత్సాహికులకు సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. అన్ని రకాల సాంకేతిక అంశాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి అన్ని విధాలుగా సహకారం అందించాలని సూచించారు. సమావేశంలో భాగంగా గతంలోని అజెండా అంశాలపై తీసుకున్న చర్యల గురించి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి. ఆదిశేషు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో అధికారులు పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గాజువాక, ఆటోనగర్ వద్ద గల రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్.వో.బి.), పెదగంట్యాడ, అగనంపూడి, ఆటోనగర్లలో ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పీఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణాలకు, పరిశ్రమల నిర్వహణకు అవసరమైన నీటి వనరులను సమకూర్చాలని, సౌసైటీ భవనాల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూసేకరణ, సింగిల్ విండో మిగతా 2లో

# గీత కులాలకు 14 మద్యం దుకాణాల కేటాయింపు

## అధికారులు, కుల సంఘాల ప్రతినిధుల సమక్షంలో లాటరీ తీసిన జిల్లా కలెక్టర్
## ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 5వ తేదీ లోగా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, 7న తుది లాటరీ



**విశాఖపట్నం, జనవరి 24, మేజర్‌న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గీత కులాలకు జిల్లాలో 14 దుకాణాలు కేటాయిస్తూ జిల్లా అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో ఎక్సైజ్ డీసీ రామచంద్రమూర్తి, సూపరింటెండెంట్ ప్రసాద్, గీత కులాల ప్రతినిధులు, మీడియా సమక్షంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ దుకాణాల కేటాయింపునకు సంబంధించిన లాటరీ ప్రక్రియను శుక్రవారం ఉదయం నిర్వహించారు. మొత్తం 14 దుకాణాలకు గాను జీవీఎంసీ పరిధిలో 11 ఉండగా, గ్రామీణ మండలాలైన భీమిలి, ఆనందపురం, పద్మనాభం పరిధిలో మరొక మూడు దుకాణాలు ఉన్నాయి. లాటరీలో భాగంగా జీవీఎంసీ పరిధిలోని 11 దుకాణాల్లో ఒకటి గౌడ్, మరొకటి యాత కులానికి రాగా, మిగిలిన తొమ్మిది దుకాణాలు శెట్టిబలిజ కులానికి దక్కాయి. మిగిలిన మూడింటిలో గౌడ కులానికి ఆనందపురంలో అవకాశం లభించగా, భీమిలి, పద్మనాభం మండలాల్లో శెట్టిబలిజకు రెండు దుకాణాలు దక్కాయి. ఈ ప్రక్రియలో మొత్తం జీవీఎంసీ, గ్రామీణ మండలాలైన భీమిలి, పద్మనాభంలో శెట్టిబలిజకు మిగతా 2లో

## అనకాపల్లి జిల్లాలోని జాతీయ
# రహదారుల విస్తరణ
## ఎంపీ సి.ఎం. రమేష్



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 24, మేజర్ న్యూస్:**

ఇటీవల జరిగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో డిశెంబర్ 3న లోక్ సభ 377 నిబంధన కింద ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ చర్చించిన అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఉన్న జాతీయ రహదారుల విస్తరణ, నిర్వహణ" అంశాన్ని పరిశీలించడం జరిగిందని కేంద్ర రోడ్ రవాణా, జాతీయ రహదారుల శాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ తమ్తా లేఖ వ్రాశారని ఎంపీ తెలిపారు. విశాఖపట్టణం నగరం నుంచి వెళ్లే జాతీయ రహదారి (ఎన్ హెచ్-16) లోని ఒక విభాగం 732.200 కి.మి. నుండి 741.256 కి.మి. అనకాపల్లి జిల్లాలో రోడ్ రవాణాకు అనుకూలమైన స్థితిలో ఉందని, ఈ రహదారులన్నీ క్రమం తప్పకుండా నిర్వహణలో మిగతా 2లో

# గీత కులాలకు 14 మద్యం దుకాణాల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

మొత్తం 11 దుకాణాలు రాగా గౌడకు ఆనందపురంలో, యాత, గౌడ్ కులాలకు జీవీఎంసీలో ఒక్కొక్కటి చొప్పున దుకాణాలు దక్కాయి.

**ఈ నెల 27 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ**

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ స్థానికంగా నిర్వహించిన లాటరీ ప్రక్రియ ప్రాథమిక వివరాలను డైరక్టరేట్ కు నివేదిస్తామని, దాని ప్రకారం గెజిట్ విడుదల అవుతుందని పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన గెజిట్ విడుదల అయిన నుంచి ఫిబ్రవరి 05వ తేదీ సాయంత్రం 05.00 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఉంటుందని చెప్పారు. ఫిబ్రవరి 06వ తేదీన పరిశీలన ప్రక్రియ, 07వ తేదీ ఉదయం 10.00 గంటల నుంచి తుది లాటరీ ప్రక్రియ ఉంటుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన 10 శాతం దుకాణాల కేటాయింపు ప్రక్రియను నిబంధనలను అనుసరించి అత్యంత పారదర్శకంగా నిర్వహించామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

# సీఎం దృష్టికి ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సమస్యలు

(మొదటి పేజీ తరువాయి)

మా సమస్యలు చెప్పడానికి...ఇలాంటి కార్యక్రమాలు వేదికగా నిలుస్తున్నాయన్నారు. తమను కాస్ట్ బేస్ అసోసియేషన్ గా చూడొద్దు అని... రాజ్యాంగ బద్ధమైన సంఘంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మా సమస్యలు మేం పరిష్కరించుకుంటామే గానీ ఇతరులపై ఆధారపడేది లేదన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారులు రాష్ట్రంలో 20 వేల మందికి పైగా ఉన్నారని ఉద్యోగులంతా తమతో ఉంటే ప్రభుత్వం దిగి వస్తుందని, ఆ వెంటనే పెండింగ్ పనులు కూడా పూర్తవుతాయని చెప్పారు. అసోసియేషన్ పరంగా ఈ పభుత్వంలో మనకు గుర్తింపు లేదని, ఆర్ ఓ ఆర్ చూడడానికి లైజన్ ఆఫీసర్ ని నియమించాలని కోరారు. గెజిటెడ్ ఉద్యోగులు బుధ గురువారాల్లో అమరావతి వస్తే .. మీకు అసోసియేషన్ అండగా ఉంటుందని హామీనిచ్చారు. విశాఖ జెడ్పీ డిప్యూటీ సీఈఓ కే రాజ్ కుమార్ మాట్లాడుతూ మన హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, రాబోయే కాలంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని సభా ముఖంగా ప్రకటిస్తున్నా అన్నారు. చాలా మంచి అధికారులు జిల్లాలో వున్నప్పటికీ వారికి రావాల్సిన ముఖ్య మైన పోస్టింగ్స్ రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు యజ్జల విజయ్‌కుమార్, కార్యదర్శి మల్లిపూడి సత్యన్నారాయణ, కోశాధికారి ఆనంద్, అసోసియేట్ అధ్యక్షులు హెచ్‌డీ ఈరన్న, డైరీ కమిటీ ఛైర్మన్ బి. రత్న ప్రసాద్, అదనపు ఎస్పీ స్వరూపా రాణి, డీఎఫ్ఓ కృపావరం తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు సంపూర్ణ సహకారం

(మొదటి పేజీ తరువాయి)

క్లియరెన్స్ అంశాల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంసీ సెక్టార్ల ఏర్పాటులో చురుగ్గా వ్యవహరించాలన్నారు. కోర్టు కేసులు, ఆక్రమణల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం ఆదిశేషు, విశాఖపట్టణం ఆర్డీవో పి. శ్రీలేఖ, ఐలా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఇతర విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకాపల్లి జిల్లాలోని జాతీయ రహదారుల విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

ఉంటాయని, ఈ విభాగంలో ఓవర్ లే పనులు కూడా ప్రారంభమై తొమ్మిది కిలో మీటర్ల రహదారి ఒకవైపు పూర్తి చేయడం జరిగిందని, జనవరి నెలాఖరులోపు మిగిలిన పనులు పూర్తయ్యే అవకాశం ఉందని మంత్రి తన లేఖలో పేర్కొన్నారని, ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి అజయ్ తమ్టా కు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

## భీమిలి పి. ఎన్. ఏం. హై స్కూల్‌ను
# ఏం. డి. ఏం. జిల్లా కోఆర్డినేటర్ శాస్త్రి సందర్శన



**భీమునిపట్నం, జనవరి 24, మేజర్ న్యూస్ :**
స్థానిక పి. ఎన్. ఏం. హై స్కూల్ భీమునిపట్నం నందు ఏం.డి. ఏం. జిల్లా కోఆర్డినేటర్ జే. శాస్త్రి సందర్శించారు. స్కూల్ నందు అమలు జరుగుతున్న ఏం.డి. ఏం. కు సంబంధించి రికార్డులన్నీ తనిఖీ చేశారు. పిల్లలందరూ నూరు శాతము స్కూల్ నందు భోజనం తినేటట్లు ప్రోత్సహించాలని ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుని శ్రీమతి ఎం. తిరుమల శ్రీదేవి ని ఆదేశించారు. మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలతో ఎం.డీ.ఎం.నే రుచి చూస్తారు. స్కూల్ నందు ఎం.డి.ఏం. నిర్వహణ పద్ధతి పరిశీలించి సంతృప్తి చెందారు.

# శంబర పిహెచ్ సి సందర్శించిన డిఎంహెచ్‌వో
## శంబర జాతరలో వైద్య శాఖ ఏర్పాట్లు పరిశీలన

**మక్కువ, జనవరి 24, మేజర్ న్యూస్:-**
మండలంలో మక్కువ, శంబర పిహెచ్ సి లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు శుక్రవారం సందర్శించారు. శంబర జాతరలో వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేస్తున్న మెడికల్ క్యాంపుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్న ప్రదేశాలను స్వయంగా పరిశీలించి శంబర పిహెచ్సి వైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ , డాక్టర్ రమ్యసాయికి పలు సూచనలు చేశారు . అనంతరం శంబర పిహెచ్సికి నూతనంగా నిర్మాణం జరుగుతున్న ఆరు పడకల ఆసుపత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా శంబర , మక్కువ పిహెచ్సిఎల్ లో రికార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా వారి వెంట డాక్టర్ వినోద్ తదితరులు ఉన్నారు.

# బొబ్బిలిని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి



## బొబ్బిలి మ్యూజియంను సందర్శించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డివిజన్

**బొబ్బిలి, జనవరి 24, మేజర్ న్యూస్:**
నేటికీ బొబ్బిలి యుద్ధం జరిగి 227 సంవత్సరాలు అయిన సందర్భంగా ఏపీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డి వి జి శంకరరావు శుక్రవారం బొబ్బిలి మ్యూజియంను సందర్శించడం జరిగింది. ఆనాటి ఆయుధాలు, అప్పటి చరిత్ర గురించి గుర్తు చేసుకోవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ' రేపు (25 జనవరి )జాతీయ పర్యాటక దినోత్సవం ఉత్తరాంధ్రలో బొబ్బిలి,విజయనగరం లో చారిత్రక కట్టడాలు, మన్య ప్రాంతంలో ప్రకృతి అందాల జలపాతాలు తరహా చాలా పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. వీటినీ సర్క్యూట్ గా గుర్తించి ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తే పర్యాటక అభివృద్ధి జరుగుతుంది.ఆర్థిక ఆసరా తో బాటు స్థానికులకు ఉపాధి కల్గుతుంది' అని అభిప్రాయ పడ్డారు.మన చరిత్ర సంస్కృతి ముందు తరాలకు అందించడంలో కూడా ఉపయోగ పడుతుంది అని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) డివిజన్ ని కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాస్ ప్రోగ్రామ్‌పై సమావేశం

**సారవకోట, జనవరి 24, మేజర్ న్యూస్ :**
వెలుగు శాఖ వివఏ లతో శుక్రవారం పుల్లాస్ ప్రోగ్రాం శిక్షణ పై సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిడి శంకర్ భరత్ ఎంపీడీవో మురళీమోహన్ కుమార్ ఎంఈఓ ఎంవి రమణ వెలుగు శాకా సిబ్బంది పాల్గొన్నారు.




## ఓటు హక్కు పై ఇప్పుడు నుండి
# అవగాహన పెరగాలి
## తాహసీల్దార్ ఆకులసులోచన రాణి



**రామభద్రపురం, జనవరి 24, మేజర్‌న్యూస్**
స్థానిక తాసిల్దార్ కార్యాలయం రామభద్రపురం లో మండల స్థాయి" జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమ" సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, పాటల పోటీలు, ముగ్గులు పోటీలు మొదలైనవి నిర్వహించారు. ఈ కార్యక్రమం తాసిల్దార్ మేడం ఆకుల సులోచన రాణి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి ఏ తిరుమల ప్రసాద్ గార్ల ఆధ్వర్యంలో జరిగాయి. మండల స్థాయి కార్యక్రమం నిర్వహణ కే దాలినాయుడు (సోషల్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామభద్రపురం వారు భాగస్వామ్యం వహించారు. వివిధ పాఠశాల నుండి ప్రథమ, ద్వితీయ స్థాయిలలో గెలుపొందిన విద్యార్థులు ఈ పోటీలకు వచ్చారు. రామభద్రపురం, ఆరికతోట, బూసాయ వలసగ్రామాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. వ్యసరచన పోటీలో బి వసుశ్రీ, ఎం గోపిక శ్రీవల్లి గెలుపొందగా ఉపన్యాస పోటీలో పి ఉమేష్, ఎం వాసవి ప్రథమ ద్వితీయ దక్కించుకున్నారు. పాటల పోటీలో సిహెచ్ దీక్షిత, టి కిరణ్ కుమార్లు గెలుపొందారు. వీరికి కలెక్టర్ గారు పంపిన ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులను రేపు జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో అందజేస్తామని తాసిల్దార్ శ్రీమతి సులోచనా రాణి పేర్కొన్నారు.

# వికలాంగుల పెన్షన్ వెరిఫికేషన్

**బాడంగి, జనవరి 24, మేజర్ న్యూస్:**



మండలంలో ఫిబ్రవరి నెల 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు వికలాంగుల పింఛన్లను వెరిఫికేషన్ చేయడం జరుగుతుందని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ పెన్షన్లు బాడంగి మండలం కి 1101 రావడం జరిగిందని మెంటల్ రిటార్డేషన్ 102 పెన్షన్లు వచ్చాయని వీరికి మార్చి నెల 18 మరియు 19వ తేదీల్లో విజయనగరంలో ఉన్నటువంటి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో వెరిఫికేషన్ నిర్వహించబ డును అని అలాగే మెంటల్ ఇల్నేస్ సంబంధించిన పెన్షన్లు 36 వచ్చాయని వీరికి ఏప్రిల్ 17వ తేదీన గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ విజయన గరంలో వెరిఫికేషన్ నిర్వహిస్తారు .అలాగే లోకో మోటార్ హ్యాండీక్యాప్డ్ కు సంబంధించి 486 పెన్షన్లు వచ్చాయని ఇవి మార్చి 19 నుండి జూన్ 9 వరకు రాజాం ఏరియా హాస్పిటల్ లో వెరిఫికేషన్ నిర్వహించవలసి ఉందని కంటికి సంబంధించిన వెరిఫికేషన్ పెన్షన్లు 255 రావడం జరిగిందని వీటిని ఫిబ్రవరి 11 నుండి అదే నెల 24వ తేదీ వరకు రాజాం ఏరియా హాస్పిటల్ లో వెరిఫికేషన్ నిర్వహిస్తారు వినికిడి సంబంధమైనటువంటి వెరిఫికేషన్ పెన్షన్లు 222 రావడం జరిగిందని ఇవి మార్చి 19 నుండి ఏప్రిల్ రెండో తేదీ వరకు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో టీం వన్ వాళ్లు వెరిఫై చేస్తారని ఆయన తెలిపారు ఈ వెరిఫికేషన్ కి హాజరైన లబ్ధిదారులు అందరు కూడా పెన్షన్ వెరిఫికేషన్ నోటీస్ ఫుల్ అప్డేటెడ్ ఆధార్ కార్డ్, సదరం సర్టిఫికెట్, ఓల్డ్ మెడికల్ హిస్టరీ కి సంబంధించిన రికార్డ్ మరియు ఉపయోగిస్తున్న మందుల చీటీ పట్టుకుని వెళ్లాలి అని ఆయన అన్నారు.

## నిర్లక్ష్యం నీరుగారి పోతుంది లిపైపులైన్లు లీకులతో
# వృధాగా పోతున్న తాగునీరు



**పూసపాటిరేగ, జనవరి 24, మేజర్‌న్యూస్**
ఇప్పుడిప్పుడే వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో నీటి వృధాను అరికట్టాల్సిన సమయంలో నీరు వృధాగా పోతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. భూగర్భ జలాలు అడుగంటుతున్న సమయంలో నీటిని పొదుపుగా వాడడంతో పాటు పైపులైన్ల లీక్ లను కూడా సరిచేయాల్సిన అధికార సిబ్బందికి అవేవీ పట్టడం లేదు. మండలంలోని కొప్పెర్ల బాలుర వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండడంతో ప్రత్యేక రక్షిత మంచినీటి పథకాన్ని కూడా ఏర్పాటు చేశారు. అయితే ఈ రక్షిత మంచినీటి పథకం ద్వారా పైపులైన్లు మరమ్మతుకు గురై లీకులు కావడంతో ట్యాపులు, పైపులైన్ల లీకల వలన నీటి వృధా అధికంగానే ఉంటుంది. అయితే వసతి గృహంలో ఉన్న అధికార సిబ్బంది కళ్లేదిటే తాగునీరు వృధా అవుతున్న తమకేమీ పట్టని విధంగా వ్యవహరిస్తున్నారు. అసలే మండలంలో నీటి సమస్య అధికంగా ఉంది. పైపులైన్లను సరి చేసే విధంగా చర్యలు తీసుకోవలసిన అధికార సిబ్బంది నీటు వృధా పోతే పోనీ అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా గురుకుల విద్యాలయ అధికార సిబ్బంది నిర్లక్ష్యాన్ని వీడి తాగునీటి పైపులైను సరిచేసి నీటి వృధాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన నూతన కమిటీ సభ్యులు

- కమిటీలో ఒక వర్గానికి చెందిన ముగ్గురు సభ్యులు మంత్రి వద్దకు వెళ్లని వైనం
- సమిష్టి సహకారంతో జాతర నిర్వహించాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి సూచన



**మక్కువ , జనవరి 24, మేజర్ న్యూస్ :-**
ఉత్తరాంధ్రలో ప్రేఖ్యాతగాంచిన శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి దేవస్థానానికి నూతనంగా ఏర్పాటు అయిన జాతర నిర్వహణ కమిటీ సభ్యులు శుక్రవారం నాడు మంత్రి గుమ్మడి సంధ్యారాణిని తమ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమకు జాతర నిర్వహణ కమిటీగా సభ్యులగా ఎంపిక చేసినందుకు నూతన కమిటీ సభ్యులు మంత్రికి దుస్సాలతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి నూతన కమిటీ సభ్యులకు సత్కరించారు. గ్రామంలో అందరి సమన్వయంతో జాతరను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులకు మంత్రి సూచించారు. నూతనంగా నియమించబడిన జాతర నిర్వహణ కమిటీలో అక్కాన గణపతిరావు, రెడ్డి రమణ , పుర్రు నారాయణ మినహా మిగిలిన వారు మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యుల వెంట యాదవ కులస్తులు అధిక సంఖ్యలో మంత్రి పి కలిసేందుకు వెళ్లారు.

## శంబర జాతర ఫెస్టివల్ కమిటీలో
# యాదవులకే ప్రాధాన్యత..



- శంబర పోలమాంబ జాతర నిర్వహణ కమిటీ ఏర్పాటు
- నైదాన తిరుపతిరావు వర్గానికే అధిక ప్రాధాన్యత
- మూడు రోజులకు ముచ్చటగా కమిటీ ఏర్పాటు
- బీరాల పలికిన వారిని పక్కన పెట్టిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి
- కమిటీ మెంబర్లులో ఒకరు పంచాయతీ నెంబరు కావడం విశేషం

**మక్కువ , జనవరి 24, మేజర్‌న్యూస్**
అనుకున్నంత అయింది.! బీరాల పలికి నాయకులకు మంత్రి సంధ్యారాణి గాలి తీసేశారు. అంతన్నావోయ్.. ఇంతన్నావోయ్.! గంగరాజు అన్న సామెతలా వారి పరిస్థితి తయారైంది. రాష్ట్ర నాయకులమని చెప్పుకొని విర్రవీగిన వారికి కమిటీ నియమకములో యాదవులకు ప్రాధాన్యత కల్పించడంతో గ్రామంలో తీరని పరాభవమే మిగిలింది. ఫెస్టివల్ కమిటీలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి యాదవులకే ప్రాధాన్యత ఇచ్చారు. వారు సూచించిన వారికే అధిక శాతం నెంబర్లుగా కమిటీలో నియమించడం విశేషం. ఈ నేపథ్యంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి సిఫార్సు మేరకు రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం, శంబర గ్రామంలో గల శ్రీ పోలమాంబ అమ్మవారి దేవస్థానానికి ఈనెల 27 నుండి 29 తేది వరకు అనగా సోమవారము , మంగళవారం , బుధవారంనాడు అంపకోత్సవం వరకు మాత్రమే ఉత్సవ కమిటీని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కమిటీలో మెంబర్లుగా నైదాన తిరుపతిరావు , అక్కాన గణపతిరావు , జె భాస్కరరావు , రెడ్డి వెంకటరమణ , కొట్టాపు భవాని , పుర్రు నారాయణ , వెలగాడ రాజమాణిక్యం , సొనైల సత్తమ్మ తో సహా 8 మందిని ఫెస్టివల్ కమిటీ మెంబర్లుగా నియమిస్తూ రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ ఆర్ సి నెంబర్ ఎ1 /1219/ 2024 తేదీ 22.01.2025 తో కూడిన జివో పార్వతీపురం మన్యం జిల్లా దేవాదాయ శాఖ అధికారికి జారీ చేశారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి సిఫార్సు చేసిన లేఖలో తొమ్మిదో పేరు గ్రామానికి చెందిన తమ సమీప బంధువు గొల్లపల్లి లలిత పేరు సూచించినప్పటికీ , దేవదాయ శాఖ కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులు ఆ పేరు కనిపించకపోవడం విశేషం. నెంబర్లుగా నియమించబడిన వారిలో అధిక శాతం యాదవులు సూచించిన వారికే ఫెస్టివల్ కమిటీలో అవకాశం కలిగినట్టు గ్రామంలో అనుకుంటున్నారు. ఈ



కమిటీ మెంబర్లు అక్కాన గణపతిరావు , గత వైసిపి ప్రభుత్వం లో కూడా రెండు మార్లు కమిటీలో నెంబర్లుగా కొనసాగడం విశేషం. ఈయనతో పాటు కొంతమంది 2019లో తెలుగుదేశం పార్టీని వీడి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఇంకో నెంబరు రెడ్డి వెంకటరమణ ప్రస్తుతం గ్రామపంచాయతీ మెంబరుగా కొనసాగుతున్నారు.

**బీరాల పలికిన వారు బోర్ల పడ్డారు :-**

తాము రాష్ట్ర నాయకులు మని , 40 ఏళ్లు రాజకీయ అనుభవం ఉందని బీరాల పలికిన గ్రామానికి చెందిన కొంతమంది టిడిపి నాయకులు కనీసం ఫెస్టివల్ కమిటీ లో వారికి ప్రాధాన్యత లేకపోవడంతో బొక్క బోర్ల పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర జాతరగా ప్రతిష్టాత్మకంగా జరప తలపెట్టిన ఉత్తరాంధ్రుల ఇలవేల్పు శంబర జాతర ఈనెల 27 , 28, 29 వ తేదీల్లో జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపద్యంలో పార్టీ అధికారంలో రాకముందే , తమ పార్టీ అధికారంలోకి వస్తే , సర్వం తామేనని ఊర్లో గొప్పల పలికిన ఉత్తర కుమారుల ప్రగల్భాలు పలికారు. తీరా కనీసం ఫెస్టివల్ కమిటీలో ప్రాధాన్యత లేకపోవడంతో బొక్క బోర్ల పడ్డారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే , అమ్మవారి ట్రష్టి బోర్డు చైర్మన్ గా ఒకరు , సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్గా ఒకరు , శంబర పిఎసిఎస్ అధ్యక్షులుగా ఇంకొకరు వారికి వారే గతంలో పదవులు పంచుకోవడం గ్రామంలో పలువురు నవ్విపోయారు. వారు పలికిన బీరాలు తగ్గట్టుగా కనీసం మూడు రోజులు ముచ్చటగా నియమించబడ్డ జాతర నిర్వహణ కమిటీలో కూడా వారికి ప్రాధాన్యత లేకపోవడం ఆ స్టేట్ నాయకులకు పార్టీలో ఎంత గౌరవం ఉందో.! తెలిసిపోయిందని పలువురు అనుకుంటున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి దశలో గ్రామంలో జరిగిన స్కూల్ కమిటీ ఎన్నికల్లో కనీసం ఒక



మెంబర్ని కూడా తెచ్చుకోలేని వీరు రాష్ట్ర నాయకులుగా చెప్పుకోవడం విశేషం. తమకే కమిటీ దక్కాలని ఇటీవల వీరు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడు కూడా కలిసినట్టు తెలిసింది.? ఏది ఏమైనా శంబర గ్రామంలో మంత్రి సంధ్యారాణి విజయానికి తోడ్పడిన యాదవ వర్గానికే శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర నిర్వహణ కమిటీలో ప్రాధాన్యత కల్పించడం విశేషం. శంబర గ్రామ తెలుగుదేశం పార్టీలో యాదవులే తిరుగులేని నాయకులుగా చక్రం తిప్పుతున్నారని చెప్పేందుకు ఈ కమిటీ నియమకానికి మంత్రి గుమ్మడి సంధ్యారాణి సిఫార్సు చేసిన లేఖలో నైదాన సూర్యయాదవ్ తండ్రి నైదాన తిరుపతిరావు ను చైర్మన్గా సిఫార్సు చేయడం తో యాదవుల పట్ల ఆమెకి ఉన్న అభిమానానికి నిదర్శనంగా కనిపిస్తుంది. ఇటీవల శంబర నుండి వీధి రోడ్డు నిర్మాణంలో సదరు వ్యక్తి మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాటలను సైతం వినిపించుకోకుండా వ్యక్తి గత కక్షలతో ఇల్లు , ఇల్లు తొలిగించేందుకు పురిగొల్పిన విషయంలో మంత్రి చాలా సీరియస్ గా ఉన్నట్టు తెలిసింది.?